# విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 10 డిసెంబర్ 2023 8పేజీలు

## ఎస్వీ ఆర్ట్స్ కళాశాలకు అటానమస్ హెూదా

**- పదేళ్లపాటు హెూదా కల్పించిన యుజిసి**

**- అధికారులు, అధ్యాపక బృందాన్ని అభినందించిన టీటీడీ ఛైర్మన్ , ఈవో**

**విశాలాంధ్ర - తిరుపతి:** టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 10 సంవత్సరాల పాటు అటానమస్(స్వయంప్రతిపత్తి) హెూదా మంజూరు చేసింది. తద్వారా కళాశాల అభివృద్ధికి స్వతహాగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుంది. విద్యావిధానం, పరీక్షల నిర్వహణ, పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా సిలబస్ లో మార్పులు చేసుకోవడానికి వీలవుతుంది. దీంతోపాటు సామాజిక సేవా దృక్పథంతో విద్యా బోధన, ఆధునిక సాంకేతికత ఆధారంగా కోర్సుల నిర్వహణ, మెమరీ బేస్డ్ విద్యావిధానం ఏర్పాటుకు వెసులుబాటు కలుగుతుంది. ప్రాంగణ ఎంపికలకు ప్రపంచ స్థాయి సంస్థలు ముందుకు వస్తాయి. 1945లో కళాశాల ఏర్పాటు: రాయలసీమ జిల్లాలకు చెందిన నిరుపేద పిల్లల విద్యా అవసరాలను తీర్చడానికి తిరుపతి లో కళాశాల ఏర్పాటు చేయాలని అప్పటి టీటీడీ బోర్డు ఛైర్మన్ దివాన్ బహద్దూర్ శ్రీ వి.రఘునాథరెడ్డి 1943 ఆగస్టులో ప్రతిపాదించారు. ఈ మేరకు 1945లో 80 మంది విద్యార్థులతో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రారంభమైంది. ప్రస్తుతం 2,735 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 2022 సెప్టెంబర్ 13న కళాశాల న్యాక్ ఎ ప్లస్ గుర్తింపు పొందింది. క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐఎస్ఓ 9001:2015), ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ( ఐఎస్ఓ 4001:2015), ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐఎస్ఓ 50001:2011)తో సహా వివిధ రంగాలలో కళాశాల ఐఎస్వో ధృవీకరణ పొందింది. కళాశాలలో ఆర్మీ వింగ్, ఎయిర్ వింగ్, రెజిమెంట్, రెండు ఎన్ఎస్ఎస్ యూనిట్లు, ఒక ప్రత్యేక ప్లేస్‌మెంట్ సెల్, పోటీ పరీక్షల సెల్, యాక్టివ్ అకడమిక్ కౌన్సిల్, సైన్స్ క్లబ్, ఎన్సిసి వింగ్ ఉన్నాయి. అంబేద్కర్ రీజినల్ స్టడీ సెంటర్, ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూని వర్శిటీ స్టడీ సెంటర్ ఉన్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి హాస్టల్ బ్లాక్ ను

2లో

సామాజిక సాధికార బస్సుయాత్రను

## విజయవంతం చేయండి

**విశాలాంధ్ర - పలమనేరు :** స్థానిక పట్టణంలోని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలమనేరు నియోజకవర్గం నందు ఈనెల 16 వ తేదిన జరగబోవు "సామాజిక సాధికార బస్సు యాత్ర"ను విజయవంతం చేయాలని పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ చిత్తూరు జిల్లా వైయస్ ఆర్ సీపీ అధ్యక్షులుఎమ్మెల్సీ భరత్ విలేకరుల సమాఎ ేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఈనెల 16వ తేదీ జరిగే సామాజిక సాధికా రత బస్సు యాత్రను విజయవంతం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండి సుధా, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్, రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్లుగుల్జార్ రహీంఖాన్,రవి,గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, సింగల్ విండో చైర్మన్ రఘునాథ్, రమేష్ రెడ్డి ప్రసాద్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్ రాజారెడ్డి,గిరి రాజారెడ్డి,గంగవరం కన్వీనర్ మోహన్ రెడ్డి, జడ్పిటిసి మల్లికా రంగనాథం,జడ్పిటిసి పార్వతీ చంద్ర, నాగరాజ్, శ్యాంసుందర్ రాజ్, కోదండ రామయ్య, బిఆర్సి కుమార్, హైదర్,షబ్బీర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతోనే శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీ

**విశాలాంధ్ర - తిరుమల :** నాణ్యత విషయంలో ఎలాంటి రాజీకి తావు లేకుండా దిట్టం మేరకే శ్రీవారి లడ్డూ, వడ ప్రసాదాలు తయారు చేస్తున్నామని తిరుమల శ్రీవారి ఆలయ పోటులో పనిచేస్తున్న శ్రీ వైష్ణవ బ్రాహ్మణులు స్పష్టం చేశారు. ఇటీవల డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో లడ్డూ నాణ్యతకు సంబంధించి పలువురు భక్తులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని టీటీడీ అధికారులు పోటు సిబ్బందితో తిరుమల వైభవోత్సవ మండపంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటులో పనిచేస్తున్న పలువురు శ్రీ వైష్ణవ బ్రాహ్మణులు మాట్లాడుతూ తాము కొన్ని తరాలు గా వంశ పారంపర్యంగా లడ్డూ తయారీలో నైపుణ్యం సాధించామని చెప్పారు. లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యి, శనగపిండి, చక్కెర ఎండు ద్రాక్ష, బాదం తదితర అన్ని దినుసులను దిట్టం ప్రకారం టీటీడీ

2లో

## పంటపొలాల పై ఒంటరి ఏనుగు వీరంగం

**విశాలాంధ్ర - రామకుప్పం :** మండల పరిధిలోని అటవీ సమీప ప్రాంతమైన ఎస్ గొల్లపల్లి పీఎంకే తాండా తదితర గ్రామాలలో శుక్రవారం రాత్రి ఒంటరి ఏనుగు మురుగేష్ రవి బాబులు పండించిన అరటి తోట తిన్నంత తిని తొక్కి నాశనం చేశాయని రైతులు ఆందో ళన వ్యక్తం చేశారు సంభందిత అధికారులకు ఒంటరిగా తిరుగుతున్న ఏనుగును అటవీ లోతట్టు ప్రాంతానికి తరలించి తమ పంట పొలాలపై రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రాష్ట్రానికి మరిన్ని 'శ్రీసిటీ'లు కావాలి"

వార్త 4లో

## కనుమరగవుతున్న మానవీయ విలువలను కాపాడుకుందాం

**ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య**

**- 18న గుంటూరులో పాదయాత్రలు ప్రారంభం**

**విశాలాంధ్ర - తిరుపతి:** దేశంలో కనుమరుగవుతున్న మానవీయ విలువలను కాపాడుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య విజ్ఞప్తి చేశారు. శని వారం తిరుపతి బైరాగి పట్టేడ లోని గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి మెమోరియల్ హాల్ ఎదుట ఇప్టా పాదయాత్రల కరపత్రాలను వారు విడుదల చేశారు . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా శాంతి ప్రేమ కరుణా, దయ లేకుండా పోతున్నదని అందువల్లనే మనుషుల మధ్య దూరం పెరిగిపోయి మానవత్వం కనుమరుగై మనిషిని మనిషి నిర్ధాక్ష ణంగా హత్య చేసే సంఘటనలు సాధారణమై పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు మనుషుల్ని కలవరపెట్టడం మానేస్తున్నాయని అందుకోసమే ఇప్టా జాతీయ స్థాయి నాయకత్వంలో ప్రేమ కరుణా దయ మంచితనం మానవత్వం సమానత్వం సమన్యాయం సౌభ్రాతృత్వం కాపాడడం కోసం ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) జాతీయస్థాయి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28వ తారీఖున భగత్ సింగ్ జయంతి రోజున పాదయాత్రలు ప్రారంభమైనాయని దేశ వ్యాప్త

2లో

## ఎస్వీ ఆర్ట్స్ కళాశాలకు అటానమస్ హెూదా

**(మొదటి పేజీ తరువాయి)** ప్రారంభించారు.ఛైర్మన్, ఈవో అభినందన: టీటీడీకి చెందిన ఎస్వీ ఆర్ట్స్ కళాశాలకు అటానమస్ హెూదా లభించడానికి కృషి చేసిన టీటీడీ జేఈవో శ్రీమతి సదా భార్గవి, విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.భాస్కర్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.నారాయణమ్మ, కళాశాల అధ్యాపక బృందాన్ని టీటీడీ ఛైర్మన్ శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీ

**(మొదటి పేజీ తరువాయి)** అధికారులు అందిస్తున్నారని, వీటిని వినియోగించి నాణ్యంగా లడ్డూ ప్రసాదం తయారు చేస్తున్నామని వివరించారు. ఈ మేరకు లడ్డూ నాణ్యత తగ్గే అవకాశం లేదని చెప్పారు. ఈ సమావేశంలో శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ శ్రీహరి, పోటు పేష్కార్ శ్రీనివాసులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మానవీయ విలువలను కాపాడుకుందాం

**(మొదటి పేజీ తరువాయి)** పాదయాత్రల ముగింపు జనవరి 30 గాంధి వర్ధంతి రోజున ఢిల్లీ లో బహిరంగ సభ తో ముగిస్తుందని ఆయన తెలిపారు. దేశంలో మతోన్మాదం , కులోన్మాధం పెచ్చురెల్లి పోతున్నదని అన్నారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడు కొనుటకు ప్రజల్ని సజీవంగా చైతన్యవంతంగా ఉంచడం కళ ల ద్వారానే సాధ్యమవు తుందని ఆట పాట మాట వివిధ కళలతో ప్రజల్లో చైతన్యవంతం తీసుకురావడానికి ఈ పాదయాత్రలు దోహదప డతాయని ఈ పాదయాత్రలో మానవతా వాదులు, అభ్యుదయ కాముకులు , శాంతి కాముకులు వివిధ రంగాలకు చెందిన కళా సంస్థలు పాల్గొని జయప్ర దం చేయాలని కోరారు. దేశంలో భిన్న సంస్కృతులు భిన్న జాతులు భిన్న సాంప్రదా యాలతో ప్రజలు జీవిస్తున్నారని కానీ నేడు మనవాదుల చేతిలో పడి దేశం అరాచకాలతో అల్లాడుతున్నదని మానవ సంబంధాలు మరుగున పడుతున్నాయని మంచితనం మానవత్వం లేని విధంగా పాలకులు సమాజాన్ని మార్చేస్తున్నారని మండి పడ్డారు. ఆ విలువ లను కాపాడు కోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజానా ట్యమండలి ఆధ్వర్యంలో డిసెంబర్ 18వ తేదీన గుంటూరులో పాదయాత్ర ప్రారంభమై 22వ తేదీన విజయవాడలో బహిరంగ సభ తో ముగిస్తుందని ఈ పాదయాత్రలకు యా వన్మంది ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి తిరుపతి జిల్లా కార్యదర్శి జీంకా నాగరాజు, సహాయ కార్యదర్శి లు చిన్నం కాళయ్య , దప్పు సూరి, కోశాధికారి బి నాగభూషణం, నాటక రంగ కళాకారులు కె పద్మనాభ రెడ్డి, ఎ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్, ఎ ఐ టి యు సి నగర కార్యదర్శి ఎన్ డి రవి , ఎ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం రామకృష్ణ , డి రామచంద్రయ్య, వెంకటయ్య , సురేష్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ యువకుడిని సన్మానించిన తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణ సమీపంలోని సాయి గార్డెన్ సిటీలో నిర్మించిన తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 11 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శని వారం పద్యాలు, పాటలు, కళా నృత్యాలతో తెలుగు సాహిత్య సాంస్కృతిక కళామందిరం వ్యవస్థాపకులు పి.తులసి నాథం నాయుడు అధ్యక్షతన 11వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రూపాల్లో ప్రజా సమస్యలపై పోరాడుతూ సేవలు అందించిన జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా సహాయ కార్యదర్శి వేలాయుధం చేసిన సేవలను గుర్తించి పట్టు శాలవుతో సన్మానించి, తెలుగు తల్లి మెమొంటాను బహుకరించారు. ఈ సందర్భంగా నాయకులు వేలాయుధం మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్నందుకు గుర్తించి ఇటువంటి సన్మానం చేయడం ఆనందగా ఉందని ఈ ప్రోత్సాహాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో మరి కొన్ని సేవలు ప్రజలు అందిస్తానని తెలిపారు.తనకు సంబంధించిన తెలుగు సాహితీ సాంస్కృతికవ్యవస్థాపకులు పి.తులసి నాదం నాయుడుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

## వైయస్ భారతి జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర - తిరుపతి:** డాక్టర్. డి.మస్తానమ్మ రాష్ట్ర సభ్యులు అధికార భాష సంఘం ఆధ్వర్యంలో తిరుపతి జీవకోన నందు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవసియ విద్యాలయ లో వందమందికి పైగా అనాధ బాలికల సమక్షంలో ఘనంగా వైఎస్ భారతి జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కసిరెడ్డి లలితమ్మ , ఉమ గారు, సాకం కృష్ణమూర్తి మరియు పెద్ద ఎత్తున వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, బీసీ సెల్ జనరల్ సెక్రటరీ నాగేంద్ర, ముని, నరేష్, తేజ, షరీఫ్, నాగయ్య, దస్తగిరి మొదలైన వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## కన్నం రాజేంద్రన్ మృతికి సంతాపం

**విశాలాంధ్ర - గూడూరు :** కేరళ రాష్ట్ర సీపీఐ కార్యదర్శి కన్నం రాజేంద్రన్ మృతికి గూడూరు సీపీఐ కార్యదర్శి శనివారం సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా గూడూరు సీపీఐ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరు లతో మాట్లాడారు. కేరళ రాష్ట్ర సీపీఐ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల పట్ల సత్వరం స్పందించే మాజీ ఎమ్మెల్యే రాజేంద్రన్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. రాజేంద్రన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# రైతులను ఆదుకోవాలి : టీడీపీ

**విశాలాంధ్ర - గూడూరు :** మీచౌంగ్ తుఫాను ప్రభావంతో నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరుతూ మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మీచౌంగ్ తుఫాను వలన నియోజకవర్గంలో భారీగా నష్టం వాటిల్లిందన్నారు. ఈ తుఫాను వలన ప్రజలు, రైతులు చాలా నష్టపోయారన్నారు.ముఖ్యంగా నిమ్మ రైతులు చాలా నష్టపోయా రన్నా రు.రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహ రిస్తోందన్నారు. నియోజకవర్గంలోని వాకాడులో సీఎం పర్యటించి నష్టపోయిన వారికి ఏదైనా సహాయం చేస్తారని చూస్తే 2500 ఇస్తామని గొప్ప ప్రకటన చేశారని ఎద్దేవా చేశారు. వాతావరణ శాఖ తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెపుతున్నా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదన్నారు.గతంలో ఇదే నియోజకవర్గంలో వర్షాలు వస్తే మా నాయకుడు చంద్రబాబు నాయుడు వచ్చి ఇళ్లలోకి నీరు వచ్చిన కుటుంబానికి 4000 వేల రూపాయలు, దెబ్బతిన్న ఇళ్లకు 9000 వేల రూపాయలు అందించి సహాయం చేశారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం మాత్రం 2500 ప్రకటించడం ఏ మేరకు వాళ్లకి అది సహాయ పడుతుందో ప్రభుత్వానికే తెలియాలన్నారు. ఈ డివిజన్ పరిధిలో ఎగుమతి చేసే నిమ్మ వలన లక్షల కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తాయన్నారు.తుఫాను వలన నిమ్మ రైతు నష్ట నష్టపోయార న్నారు.మిచౌంగ్ తుఫానుతో నష్టపోయిన పంటలు అంచనా వేసి తక్షణమే పంట నష్టపరిహారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య, పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఇస్రాయెల్ కుమార్, పార్లమెంట్ బీసీ ఉపాధ్యక్షులు పిల్లెల శ్రీనివాసులు, యాళ్ళ రమేష్ నాయుడు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి కోటేశ్వరరావు, నియోజకవర్గ యువత వేముల సునీల్, అరవ పార్వతయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వానికి కాలం చెల్లింది మాజీ మంత్రి అమర్

**విశాలాంధ్ర - పెద్దపంజాణి:** రాబోయేది తెదేపా ప్రభుత్వమే ఇంటింటికి పర్యటనలో మాజీ మంత్రి అమర్ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన ఈ వైకాపా ప్రభుత్వానికి ఇక కాలం చెల్లిందని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి జ్యోష్యం పలికారు. పెద్ద పంజాణి మండల ంలోని పెద్దారి కుంట పంచాయతీ పరిధిలోని గురువిరెడ్డిపల్లి బసాపురం పిల్లిగుండ్లపల్లి చల్లపల్లి పెద్దారి కుంట చిన్నారి కుంటలిలింగాపురం పంచాయితీలి లోని దాశినం పల్లి మట్టిగాని పల్లి వి.ఏ కొత్తూరు లింగాపురం రేకలకుంట వి.ఎస్.ఎన్ హెచరిస్ గడ్డంవారి పల్లిలతో పాటు ముత్తుకూరు పంచా యతీలి పరిధిలోని బ్రాహ్మణపల్లిలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శని వారం ఆయన పర్యటించారు ఈ సందర్భంగా పెద్దారిగుంట పంచాయతీ కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రజలనుదేశించి ఆయన ప్రసంగించారు వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం ఆకాశాన్ని అంటాయని వాటితో పాటు పెట్రోల్ డీజిల్ కరెంటు చార్జీలు విపరీతంగా పెరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భారతదేశంలోనే చెత్తకు పన్ను వేసే చెత్త ప్రభుత్వంగా వైకాపాను ఆయన అభివర్ణించారు గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన పనులను కేవలం రాజకీయ కక్ష దారుణతో పక్కన పెట్టారని పనులు చేయని దద్దమ్మ ప్రభుత్వం వైకాపా అని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు గత ప్రభుత్వంలో తెచ్చిన రోడ్ల పనులు ఈ ప్రభుత్వంలో ఎందుకు ఆపేశారు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన ప్రజా ప్రతినిధులను నిలదీశారు మరోవైపు రాజధాని ఏదో చెప్పుకోలేని రాష్ట్రంగా ఆంధ్రను చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు మద్య నిషేధమని గద్దెనెక్కి నేడు విస్మరించి విపరీతంగా రేట్లను పెంచి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసేలా దౌర్భాగ్యస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి అన్ని విధాల ఈ ప్రభుత్వం విఫలమైందని ఈ ప్రభుత్వానికి ఇక నూకలు చెల్లాయి అన్నారు రేపు రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి చలపతి మరియు నాయ కులు రుద్రమూర్తి నాయుడు విశ్వనాథరెడ్డి వెంకటరమణ రామచంద్ర, ప్రభాకర్ మోహన్ నాయుడు గిరిబాబు జయరాంలతో పాటు నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు శివకు మారి మంజుల అదేవిధంగా జనసేన నాయకులు దిలీప్ రంపాల శివ నాగరాజుతదితరులు పాల్గొన్నారు

## లోక్ అదాలత్‌తో సత్వర పరిష్కారం

విశాలాంధ్ర - గూడూరు : లోక్ అదాలత్ లో సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని న్యాయమూర్తి మురళీధర్ అన్నారు. శనివారం గూడూరు రెండవ పట్టణ పరిధిలోని కోర్టు ప్రాంగణంలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ లో కక్షిదా రులు పాల్గొని పలు కేసులను పరిష్కరించు కున్నారు..ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో న్యాయమూర్తి మురళీధర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడం వలన సమయంతోపాటు డబ్బు ఆదా అవుతుందన్నారు. కక్షలు, కార్ప ణ్యాలకు పోకుండా కేసులు పరిష్కరించు కోవాలని సూచించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ లోక్ అదాలత్ లో న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి కార్యవర్గ నియమకం

**విశాలాంధ్ర - పుత్తూరు టౌన్:** నారాయణ వనం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులను శనివారం ఏకగ్రహంగా ఎన్నుకోవడం జరిగింది మండల టిడిపి అధ్యక్షులు పి గిరిబాబు విలేకర్ సమావేశంలో తెలిపారు మండల ఉపాధ్యక్షులు ఎన్ కంద స్వామి నాయుడు జనరల్ సెక్రెటరీ కుమార్ ఆర్గనైజర్ సెక్రెటరీగా పొన్ను స్వామి యాదవ్ సామ సుబ్రహ్మణ్యం కార్యదర్శిగా రఘుపతి రెడ్డి పి పి లక్ష్మణ్ ట్రెజరర్ గా రమేష్ బాబును ఎన్నుకోవడం జరిగిందన్నారు రాష్ట్ర జిల్లా నాయకులు ఆదేశం మేరకే వీరిని ఎన్నుకోవడం జరిగిందన్నారు వీరందరూ ఏకగ్రహంగా ఎన్నుకోవ డంతో కొంతమంది తెలియసా పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు రాబోయే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ కోసం కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తుఫాన్ బాధితులకు తక్షణ సాయం : నేదురుమల్లి

**విశాలాంధ్ర - దక్కిలి :** తుఫాన్ బాధితులకు తక్షణ సాయం అందించిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అన్న కే తగునని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గం కన్వీనర్ నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నర్స నాయుడు పల్లి గ్రామంలో మీ చౌంగు తుఫాన్ బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తుఫాన్ కారణంగా ప్రాణనష్టం జరగకూడదని ఆదేశం ఇవ్వడంతో అధికారు లు,పార్టీ నాయకులు సమిష్టి కృషి చేశారన్నారు. పునరవస కేంద్రంలో ఉన్న ప్రతి ఒక్క బాధితులకి రూ 2500 అందజే స్తామని తెలియజేశారు. అడగకముందే వరాలు ఇచ్చే మొట్టమొదట వ్యక్తి ఎవరంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రిని గుర్తు చేశారు. బాలిరెడ్డిపాలెంకిబ్రిడ్జిమంజూరుచేసినందుకుప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేశారు.

**తాగునీరు పారిశుద్ధ్య పనులు చేపట్టాలి :** తుఫాన్ కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిశుద్ధ నెలకొంది ఉంది, వెంటనే ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు, ఇక ఏ గ్రామంలో తాగునీటి సమస్యలు ఉండదో ఆ వెంటనే ఆ సమస్యను పరిష్కారం మార్గం చేపట్టా లని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు.

అధికారుల సమిష్ఠ కృషివల్ల ప్రజలు సుఖంగా ఉంటారని కొనియాడారు .వెంకటగిరి నియోజక వర్గంలో మీరు ఏ ఇబ్బంది పడకుండా చూసుకోవడానికి మీ బిడ్డగా నేనున్నానని ప్రజలకు భరోసా ఇచ్చారు. అనంతరం నరస నాయుడు పల్లి గ్రామపంచాయతీ ప్రజలకు నిత్యవసర వస్తువు లును, రైతన్నలకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధికారులు డక్కిలి మండల నాయకులు పాల్గొన్నారు.

## తుపాన్ సాయం అందచేసిన సర్వేపల్లి

**విశాలాంధ్ర - బాలాయపల్లి:** మండలం లోని సుబ్రహ్మణ్యం ఎస్ టి కాలనీలో లో మిచౌంగ్ తుపాన్ బాధితులు కు శనివారం నిత్యావసర వస్తువుల పంపిణి వైసీపీ నాయకులు సర్వేపల్లి సురేష్ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. మండల పరిధిలో మిచౌంగ్ తుఫాన్ వలన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జనజీవనం అస్త వ్యస్థమై పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఇల్లు కోల్పోవడం వలన తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యావసర వస్తువులను అయన పంపిణి చేశారు. తుపాన్ బాధితులు కు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, ఒక కిలో కందిపప్పు వంతున తుఫాన్ బాధిత కుటుంబాలకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ వో మేకలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో వాలంటీర్ మృతి

**విశాలాంధ్ర - పాకాల :** మహిళా వాలంటీర్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన సంఘటన శనివారం పాకాల మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని శంఖం పల్లి సచివాలయంలో వాలంటీర్గా పనిచేస్తున్న సుభాషిని (30) శనివారం మధ్యాహ్నం తన ఇంటి వద్ద ఉన్న గేటుకు ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా కావడంతో గేటు పట్టుకుని విద్యుత్ షాక్కు గురైంది. దీన్ని గుర్తించిన భర్త మురళి వెంటనే విద్యుత్ ఆపి ఆమెని సమీపంలోని కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లాడు. ఆమెను పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి కుమార్తె యశశ్రీ (10 ) , కుమారుడు డోలా చంద్ (9) ఉన్నారు. చిన్నారులిద్దరు తమ తల్లి మృతదేహం వద్ద మమ్మీ లే అంటూ విలపిస్తుందటం తో బంధువులు, స్థాని కులు సైతం కంటతడి పెట్టారు.

## బాబు గెలిపిస్తేనే మన భవిష్యత్తు...

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి

**విశాలాంధ్ర - ఏర్పేడు :** తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 'సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ 'చంద్రబాబు' గెలిపిస్తేనే మన భవిష్యత్తు అంటూ టిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి వారి గుర వారెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, తొమ్మిదవ క్లస్టర్ నందు చిందేపల్లి పంచాయితీ, బండారుపల్లి గ్రామపంచాయతీలో నందు.. బాబు ష్యూరిటీ - భవిష్యత్తు కి గ్యారంటీ కార్యక్రమం ప్రారంభించి అవగాహన కల్పించారు. ఈ సందర్భ ంగా రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ అనే కార్యక్రమం ద్వారా మినీ మేనిఫెస్టోలో పొందుపరిచిన మహాశక్తి పథకం ద్వారా మహిళలకు జరిగే లబ్ధిని యువతకు యువగళం నిరుద్యోగ భృతి, రైతాంగానికి అన్నదాత పథకం, బీసీల కొరకు ప్రత్యేక రక్షణ చట్టం తదితర అంశాలను చంద్రబాబు నాయుడు ప్రజల కోసం ఈ సూపర్ సిక్స్ పథకాలను తీసుకురావడం జరిగిందని వివరించారు. ఆనాడు చంద్ర బాబు నాయుడు అభివృద్ధిని సంక్షేమాన్ని సమపాళ్లలో ప్రజలకు అందించడం జరిగిందన్నారు. కొత్త వీరపురం ఎస్సీ కాలనీ నందు పెద్ద ఎత్తున యువత మహిళలు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ రిజిస్ట్రేషన్ ఉత్సాహంగా చేయించుకున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు పరిపాలనలో ఎస్సీలకు సంబంధించిన కార్యక్రమాలను అభివృద్ధిని చేసిన ఘనత చంద్రబాబు అన్నారు. కాబట్టి రేపు రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డితో పాటు బూత్ కన్వీనర్ మాజీ సర్పంచ్ జీ పార్థసారధి రెడ్డి, పార్లమెంట్ బిసి సెల్ ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రమణ్యం, గ్రామస్థాయి నాయకులు జి.మోహన్ రెడ్డి, సాయికుమార్, బాలసుబ్రమణ్యం, ఢిల్లీ, ఈశ్వరయ్య, నారయ్య, వెంకటయ్య, హరి శేఖర్, విజయ్, జయ, గురువయ్య, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర - పాకాల :** ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను పిసిసి కార్యదర్శి కలికిరి నారాయణస్వామి ఆధ్వర్యంలో పాకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శనివారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి వెళ్లి రోగులకు రొట్టెలు , పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడుతూ దేశంలో అత్యున్నత మైన ప్రధానమంత్రి పదవిని చేపట్టేందుకు రెండుసార్లు అవకాశం వచ్చినా పదవిని త్యాగం చేసిన గొప్ప మహిళ సోనియా గాంధీ అని . 2004లో ఫోర్బ్స్ మ్యాగజైన్ ద్వారా ప్రపంచం లోనే మూడవ అత్యంత శక్తివంతమైన మహిళ గా ఎంపికైందన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీర మోహన్ , రవికుమార్, దాము , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణి

**విశాలాంధ్ర -బాలాయపల్లి:** మండలంలోని వాక్యం గ్రామం లో మిచౌంగ్ తుపాన్ బాధితులు కు శనివారం నిత్యావసర వస్తువుల పంపిణి కార్యక్రమంలో వైసీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పాల్గొన్నారు. మండల పరిధిలో మిచౌంగ్ తుఫాన్ వలన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జనజీవనం అస్త వ్యస్థమై పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఇల్లు కోల్పోవడం వలన తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యావసర వస్తువులను అయన పంపిణి చేశారు. తుపాన్ బాధితులుకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, ఒక కిలో కందిపప్పు వంతున 85 తుఫాన్ బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి, ఎంపీపీ భాస్కర్ రెడ్డి, నాయకులు నెమల్లపూడి సురేష్ రెడ్డి, రావి దేవికా చౌదరి,సచివాలయం కన్వీనర్ బంగారు ప్రసాద్ చౌదరి,సొసైటీ అధ్యక్షులు పల్లంటి రాంబాబు, వెంకటరమణ రెడ్డి,నిండలి సర్పంచ్ యల్లంటి కృష్ణయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విజేత హైస్కూల్లో ఘనంగా రెయిన్ బో డే

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని విజేత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు రెయిన్ బో డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. రెయిన్ బో డే వేడుకలను పురస్కరించుకొని ఏడు రంగుల ఇంద్రధనస్సులో రంగుల వలె విద్యార్థులంతా రంగురంగుల దుస్తులు ధరించి ఏడు రంగుల బెలూన్లు చేతపట్టి అందంగా అలరించారు. విద్యార్థులకు ఇంద్రధనుస్సు లోని రంగుల గురించి వివరించి పాటలు ఆటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ రామ్ ఉమా సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు బేడి ఆంజనేయస్వామికి ప్రత్యేకాభిషేకం

**విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :** తిరుమల శ్రీవారి ఆలయం ఎదురుగా వెలసివున్న శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి డిసెంబర్ 10వ తేదీ ఆదివారం ప్రత్యేక అభిషేకం నిర్వహించనున్నారు.కార్తీక మాసం చివరి ఆదివారం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ.శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మూలమూర్తికి ఉదయం పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపులతో విశేషంగా అభిషేకం నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు ఆలయ అర్చకులు పాల్గొంటారు. తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని నడకమార్గం వద్ద వెలసివున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ఆదివారం ప్రత్యేక అభిషేకం నిర్వహించనున్నారు. కార్తీక మాసంలో స్వాతి తిరునక్షత్రం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ.

శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో మూలమూర్తికి ఉదయం పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపులతో విశేషంగా అభిషేకం నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు ఆలయ అర్చకులు పాల్గొంటారు.

## ఓటరు జాబితాలో పారదర్శకత లేకపోతే పోరాటం

### -బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** ఓటరు జాబితా తయారీలో పారదర్శకత లోపిస్తే పోరాటం చేస్తామని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హెచ్చరించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఓటరు జాబితాపై సుమారు నెల రోజుల పాటు తమ పార్టీ నేతలు, కార్యకర్తలు పరిశీలన చేశారన్నారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో సుమారు 11వేలు దొంగ ఓట్లు ఉన్నట్లు తమ పార్టీ నేతల పరిశీలనలో తేలిందన్నారు. వైసీపీ నేతలు పక్కా ప్రణాళికతో ఈ దొంగ ఓట్లు జాబితాలో చేర్చుతున్నారన్నారని ఆయన ఆరోపించారు. ఒడిశా, బీహార్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాల నుంచి బతుకు దెరువు కోసం వచ్చి పరిశ్రమల్లో పని చేస్తున్న వారి ఆధార్ కార్డులు సేకరించి నకిలీ ఓటరు కార్డుల తయారు చేస్తున్నారన్నారు. ఇందులో వైసీపీ నేతలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కొంతమంది బీఎల్వోలు కూడా వీరికి సహకరిస్తున్నారని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలవలేమనే భయంతో వైసీపీ నేతలు ఇప్పటి నుంచి దొంగ ఓట్లపై దృష్టి పెట్టారన్నారు. ఇలాంటి ఓటర్లను జాబితా నుంచి తొలగించాలని సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. చంద్రగిరి నియోజకవర్గం కంటే అధికంగా శ్రీకాళహస్తిలో దొంగ ఓట్లు ఉన్నాయ న్నారు. వైసీపీ నేతలు ఓ పథకం ప్రకారం తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారన్నారు. ఇతర ప్రాంతాల్లో శాశ్వతంగా నివాసం ఉన్న వారు, మృతి చెందిన వారి ఓటును జాబితా నుంచి తొలగించాలన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఓటరు మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించి ఎన్ని దరఖాస్తులు వచ్చాయో తమ పార్టీకి అధికారులు తెలియచేయాలని ఆయన డిమాండు చేశారు. దొంగ ఓట్లు తొలగించాలని అధికారులకు తాము పలు పర్యాయాలు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అధికారులు ఇకనైనా స్పందించక పోతే తెలుగుదేశం పార్టీ తరపున న్యాయపోరాటం చేస్తామని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## గుంతలమయంగా మారిన తడ -వరదయ్యపాలెం రోడ్డు

**విశాలాంధ్ర - వరదయ్యపాలెం :** తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కె.పి.వి. పురం (రాచకండ్రిగ) బస్టాండ్ వద్ద గత కొన్ని నెలలుగా రోడ్డు గుంతలమయంగా మారింది.అయితే హెవీ టన్నేజ్‌తో వాహనాలు వెళ్లడం ద్వారా రాచకండ్రిగ బస్టాండ్ వద్ద పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి రాత్రి వేళల ప్రయాణికులు గుంతల కారణంగా ప్రమాదాలకు గురవుతున్నారు..స్థానికుల సమాచారంతో స్పందించిన వైసీపీ నాయకులు గిరిరెడ్డి తన సొంత ఖర్చులతో రోడ్డు మరమతులు చేపించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమతులుకి శాశ్వతపరిష్కారం చూపాలని అధికారులను మీడియా తరపున కోరుకుంటున్నారు.

## నిత్యాన్నదానం, గోసంరక్షణకు విరాళం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్న దానం, గోసంరక్షణ కోసం శనివారం చెన్నైకి చెందిన శ్రీ కైలాస ట్రస్టు అధినేత రాజ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలసి విరాళం అందించారు. నిత్యాన్నదానానికి రూ.68, 880, గోసంరక్షణకు రూ.5వేలు ఇచ్చారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి, అమ్మవార్ల శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కన్నప్ప కొండకు దారి మూత

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయం పక్కనే ఉన్న భక్తకన్నప్ప కొండకు దారి మూసేశారు. భక్తకన్నప్ప కొండపైకి వెళ్లడానికి ఆలయ ప్రాంగణంలోని సుపథ మండపం పక్కన ఓ దారి, రంగుల గోపురం వద్ద మరో దారి ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కన్నప్ప కొండకు వెళ్లే మార్గంలో కొండ చరియలు విరిగి పడ్డాయి. దీంతో కన్నప్పకొండకు వెళ్లే రెండు దారులు మూసేశారు. వర్షం తగ్గినా దారి మాత్రం తెరవలేదు. ఈ కారణంగా భక్తులు కన్నప్పను దర్శించుకో వడానికి వీలు లేకుండా పోయింది. ఆలయ అధికారులు ఇకనైనా స్పందించి కన్నప్ప కొండకు వెళ్లే మార్గం పునరుద్ధరించాలని భక్తులు కోరుతున్నారు.

## వైసీపీ అరాచకానికి అడ్డుకట్ట వేద్దాం: బొజ్జల రిషితా రెడ్డి

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** వైసీపీ అరాచకానికి అడ్డుకట్ట వేద్దామని తెలుగుదేశం నాయకురాలు బొజ్జల రిషితారెడ్డి పిలుపునిచ్చారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 34వ వార్డులో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల రిషి తారెడ్డి ఇంటి ంటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలు, దౌర్జన్యాలను గురించి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికలు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చేసిన అభివృద్ధికి... వైసీపీ అరాచకానికి మధ్య జరిగే యుద్ధంగా ఆమె అభివర్ణించారు. ప్రజలందరూ అభివృద్ధికి అండగా నిల వాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపి ంచాలని రిషి తారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, క్లస్టర్ ఇంచార్జి కంఠా రమేష్, యూనిట్ ఇంచార్జి ఆర్ముగం, వార్డు నాయకులు యం యస్ రెడ్డి, మురళి రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి మరిన్ని 'శ్రీసిటీ'లు కావాలి"

### ఏపీ ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

**విశాలాంధ్ర– సత్యవేడు:**శ్రీసిటీ అభివృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ మెగా ఇండస్ట్రియల్ పార్క్ ద్వారా రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కొత్తపుంతలు తొక్కుతుందని" రాష్ట్ర ప్రెస్ అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కొనియాడారు. ఇంతటి బృహత్తర పారిశ్రామిక వాడను తీర్చదిద్ది, సమర్థ వంతంగా నిర్వహిస్తున్న మేనేజింగ్ డైరక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సేవలను ఆయన ప్రశంసించారు. వేలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించిన రవీంద్ర దేశ సేవలో తరిస్తున్నట్లు తాము భావిస్తున్నామన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యానికి అనుగుణంగా పలు పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న సంగతిని ఆయన గుర్తు చేశారు. శనివారం శ్రీసిటీని సందర్శించిన కొమ్మినేని, 28 దేశాలకు చెందిన 210 పరిశ్రమలు శ్రీసిటీలో యేర్పాటు వ్వడం హర్షణీయమన్నారు. దేశంలో పెట్టుబడులకు అనువైనవిగా విదేశీ పారిశ్రామిక వేత్తలు భావించే 10 ముఖ్య ప్రాంతాల్లో శ్రీసిటీ ఒకటిగా నిలవడం గర్వకారణమన్నారు. ఇక్కడ నిర్వహించబడుతున్న వివిధ పరిశ్ర మల్లో ప్రత్యక్షంగా 60 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలిగా యన్నారు. పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నా యని అన్నారు. చుట్టుపక్కల గ్రామాల యువతకు తమ పరిశ్రమల అవసరాలకు తగిన శిక్షణ ఇచ్చి మరీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమని ఆయన అన్నారు. సుమారు ఎనిమిది వేల ఎకరాల్లో విస్తరించిన శ్రీసిటీలో పర్యావరణ, పారిశు ధ్య ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించడం ఆదర్శప్రాయమని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రవీంద్ర సన్నారెడ్డిని కొమ్మినేని దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా 2008లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి శ్రీసిటీ యేర్పాటు ప్రతిపాదించి, స్వయంగా ప్రారంభించిన సంగతిని ఛైర్మన్ గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్త ంగా డా. వైఎస్ రాజశేఖర రెడ్డి తలపెట్టిన పారిశ్రామిక వాడలు అమల య్యి పారిశ్రామిక అభివృద్ధి జరిగి వుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి వుండేవని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయ్యేదని ఆయన అన్నారు.శ్రీసిటీని సందర్శించిన కొమ్మినేనికి రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒ.ఎస్.డి. ఎస్.శ్రీనివాస జీవన్, శ్రీసిటీ జీఎం రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ 76వ జన్మదిన వేడుకలు శనివారం ఆ పార్టీ నేతలు శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. సోనియా గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరుకున్నారు. ఇక సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజ కవర్గం ఇన్ ఛార్జి డాక్టర్ సముద్రాల బత్తెయ్య నాయుడు 19వ వార్డులో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భ ంగా బత్తెయ్య నాయుడు మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం నెహ్రూ కుటుంబాన్ని తప్పు పట్టడమే పనిగా పెట్టుకుందన్నారు. పార్లమె ంటులో బహిరంగంగా దుర్భాషలాడడం బాధాకర మన్నారు. నెహ్రూ నుంచి సోనియాగాంధీ హయాం వరకు దేశాన్ని అభివృద్ధి చేయడానికి ఆ కుటుంబం ఎంతో కృషి చేసింద న్నారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో వచ్చిన తర్వాత సోనియా గాంధీ యూపీఏ కి అధ్యక్షురాలుగా ఎనలేని సేవలు అందించారని ఆయన చెప్పారు. నరేంద్రమోదీ కక్షతో నెహ్రూ కుటుంబాన్ని రూపుమాపాలని దిశగా ఐటి, ఈడీలను ఉపయో గించి చాలా బాధలకు గురి చేస్తున్నారన్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా చేయాలని బత్తెయ్యనాయుడు ప్రజలను కోరారు. ఈ కార్యక్ర మంలో జానీ భాషా, బి.వి శేఖర్, వెంకటముని, పడివేలు, గోపి, శివయ్య, నాగూరయ్య, మోహన్, కేశవులు, మధు, గంగమ్మ, సుబ్బమ్మ, మంజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి మెట్టు వద్ద ఘనంగా కార్తీక వనభోజనాలు

**విశాలాంధ్ర - చంద్రగిరి:** పవిత్ర కార్తీకమాసం సందర్భంగా శనివారం శ్రీవారి మెట్టు వద్ద గల పార్వేట మండపంలో ఘనంగా కార్తీక వనభోజన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం 7 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవ రులను ఊరేగింపుగా పార్వేటిమండపానికి తీసు కొచ్చారు. స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమం జనం కార్యక్ర మాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం పార్వేట మండపంలో మధ్యా హ్నం 12 నుండి 3 గంటల వరకు కార్తీక వనభోజ నోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ నారాయణా చార్యు లు మాట్లాడుతూ, పవిత్రమైన కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద భోజనం చేయడం శ్రీమహా విష్ణువుకి అత్యంత ఇష్ట మని చెప్పా రు. తిరుమల శ్రీవారి ఆలయంలో 2013 - 14వ సంవత్సరం నుండి టీటీడీ కార్తీక దామోదర వనభోజనం ప్రారం భించినట్లు తెలిపారు. అదే సంవత్స రం నుండి శ్రీనివాస మంగాపురం శ్రీ కళ్యాణ వేంకటే శ్వర స్వామి ఆలయంలో కూడా కార్తీక వనభోజనాలు నిర్వహి స్తున్నట్లు వివరించారు.కార్తీక వనభోజనం మహోత్స వంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అన్నమాచా ర్య ప్రాజెక్టు కళాకారులు అన్నమ య్య సంకీర్తనలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఆలయ ప్రత్యేక అధికారి మరియు టీటీడీ పి.ఆర్.ఓ డాక్టర్ టి.రవి, విజివో బాలి రెడ్డి, ఏఈఓ గోపీనాథ్, సూపరింటెండెంట్లు చంగల్ రాయులు, వెంకట స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్‌రెడ్డి, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రాంగణంలో కోనేరు గుంతను పూడ్చి వేయండి

### దేవాదాయ శాఖ ఆర్జెసి ఎన్వీఎస్ఎన్ మూర్తి అధికారులకు ఆదేశం

**విశాలాంధ్ర– సత్యవేడు:**సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లి కొండేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో పెండింగ్లో పడ్డ కోనేరుకు సంబంధించిన గుంతను తక్షణమే పూడ్చివేయాలని దేవాదాయ శాఖ తిరుపతి రీజనల్ జాయింట్ కమిషనర్ ఎన్వీఎస్ఎన్ మూర్తి ఆలయ అధికారులను ఆదేశించారు.శనివారం ఆర్జెసి మూర్తి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఈ ఈ సందర్భంగా ఆయన ఆలయ కార్యనిర్వహణఅధికారి కోటిరామచంద్ర రెడ్డితో కలిసి ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ నేపథ్యంలో వాస్తువుకు అనుగుణంగాలేని కోనేరు గుంతను పూడ్చివేసి అనువైన చోట కొత్త కోనేటి నిర్మాణానికి శ్రీకారం చుట్టాలన్నారు.భక్తుల సౌకర్యార్థం స్థపతి సూచన మేరకు అమ్మవారి గర్భగుడి వద్ద అదనపు ద్వారం ఏర్పాటుకు అభ్యంతరం లేదన్నారు. అలాగే ఆలయంలో ఏర్పాటుచేసిన పాత హుండీలను తొలగించి కొత్త స్టీల్ హుండీలను ఏర్పాటు చేయాలన్నారు.అంతకు మునుపు ఆర్జెసి మూర్తి ఆలయ వద్దకు చేరుకోగానే ఆలయ కార్యనిర్వాహాధికారి కోటి రామచంద్ర రెడ్డి,ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు సురేష్,ప్రత్యేక ఆహ్వానితులు బాలిరెడ్డి రాధాకృష్ణారెడ్డి,నాగలాపురం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ అపరంజి రాజు తదితరులు ఘన స్వాగతం పలికారు.తదనంతరం ఆర్జెసి మూర్తి శ్రీమరగదాంబికా వాల్మీకేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం దక్షిణామూర్తి స్వామివారిని దర్శించుకుని నందీశ్వరునికి పూజలు చేశారు. తదనంతరం శ్రీపల్లికొండేశ్వర స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించడం జరిగింది.ఈ క్రమంలో నంది మండపం వద్ద ఆర్జెసి మూర్తికి ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్ బృందం వేద మంత్రోచ్ఛారణ మధ్య ఆశీర్వదించారు.తదనంతరం ఆలయ ఈవో కోటిరామచంద్రారెడ్డి స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందించారు.అనంతరం ఆర్జెసి మూర్తి నిత్యఅన్నదాన భవనాన్ని సందర్శించి అక్కడ ప్రతిరోజూ కొనసాగుతున్న నిత్య అన్నదాన పథక నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సరవన,దండపాణి,పరంధామ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పీలేరు అభివృద్దే లక్ష్యం : హబీబ్

**విశాలాంధ్ర-పీలేరు:** పీలేరు అభివృద్దే లక్ష్యమని పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు, జిల్లా అభివృద్ధి మండలి సలహా సభ్యులు హబీబ్ భాషా (యంగ్ స్టార్) పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని హబీబ్ భాషా కలసి పీలేరు అభివృద్ధి, వైసిపి పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాలు తదితర అంశాలను విన్నవించారు.సానుకూలంగా స్పందించిన మంత్రి పెద్దిరెడ్డి హబీబ్ భాషాతో మాట్లాడుతూ వైసిపి పార్టీని బలోపేతం చేయడం లోనూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం లోనూ హబీబ్ ముందుంటాడని అలాగే ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకు రావడంతో ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే పీలేరు అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతం, పార్టీ కార్యక్రమాలను చురుగ్గా పాల్గొనాలని హబీబ్‌కు హితవు పలికారు.తమ రాజకీయ గురువు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డిల సహాయ సహకారాలతో పీలేరును అభివృద్ధి చేస్తామని తెలిపారు.హబీబ్‌తో పాటు 16వ వార్డు సభ్యులు అభిద్, వార్డుల సభ్యులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు మంత్రిని కలిశారు.

## ఆటో కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**విశాలాంధ్ర-పీలేరు:** రాష్ట్ర వ్యాప్తంగా ఆటోలు నడుపుతున్న ఆటో డ్రైవర్లకు ఈపీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసే విదంగా ఈనెల 14వ తేదీన జరుగుతున్న మంత్రి వర్గ సమావేశంలో ప్రకటన చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.డిసెంబర్ 9వ తేదిన కర్నూలు నగరంలో జరిగిన ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన రాయ లసీమ జిల్లాల సదస్సులో సాంబశివ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో రంగం రాష్ట్ర వ్యాపి తంగా పట్టణాలు, నగరాలు గ్రామ గ్రామాన విస్తరించిందని ఈ రంగంలో లక్షలాది మంది ఆటో కుటుంబాలు జీవిస్తున్నారని ఆటో రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు.ఎన్నికల సందర్భంగా ఆటో డ్రైవర్ల ఓట్లు దండుకుంటున్న పాలకులు ఆటో డ్రైవర్ల కుటుంబాల అభివృద్ధికీ ఏమాత్రం ఉపయోగ పడలేదన్నారు.అన్నమయ్య జిల్లాలో ఆటోలు కొనుగోలు చేయడానికి బ్యాంకుల ద్వారా షూరిటీ లేని రుణాలు ఇవ్వాలని, పోలీసులు ఈ చలానాలు పేరుతో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.పట్టణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఆటోలు నడుపుకోవడానికి పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## లక్ష్మీ వృద్దా శ్రమానికి పురం రామ్మూర్తి దంపతులు రూ.5వేలు విరాళం

**విశాలాంధ్ర-పీలేరు:** తెలుగుదేశంపార్టీ అనుబంధ సంఘం రాష్ట్ర బిసి సంఘం కార్యదర్శి పురం రామ్మూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు పురం రెడ్డెమ్మ దంపతుల మనవడు విష్ణు చక్రవర్తి పుట్టినరోజు సందర్భంగా పీలేరు మండలంలోని కొత్తపేటలోని శ్రీ లక్ష్మీ వృద్దాశ్రమానికి అనాథలైన వృద్దుల అన్నదానం కోసం రూ. 5వేలు అందజేశారు.దాంతో పాటు అక్కడున్న వృద్దులకు బ్రెడ్,చీనే పళ్ళు,మిఠాయిలు అందజేశారు. వృద్దాశ్రమం నడుపుతున్న లక్ష్మీ మాట్లాడుతూ అనాథాలైన వృద్దు లకు సహాయం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. పురం రామ్మూర్తి మనవడు విష్ణు చక్రవర్తి చేత వృద్దులకు బ్రెడ్, చీనే పళ్ళు అందజేశారు.వారందరు కలిసి విష్ణు చక్రవర్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామ్మూర్తి రెడ్డెమ్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాబు తోనే భవిష్యత్తు యువతకు గ్యారెంటీ

**విశాలాంధ్ర-గుర్రంకొండ:** పట్టణంలో తెలుగుదేశంగుర్రంకొండ మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ ఎంపీటీసీ ఏజాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తో కలిసి శనివారం బూత్ 20,21 లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### వరి పంట పొలాలను పరిశీలించిన టీడీపీ నేతలు

**విశాలాంధ్ర-మదనపల్లి :** ఇటీవల మిచౌంగ్ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాల వలన నష్టపోయిన వరి పంటను టీడీపీ నేతలు పరిశీలించారు. రైతులకు మనో ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉర్లగడ్డ ఏదో ఉల్లిగడ్డ ఎదో తేడా తెలియకుండా ఉందన్నారు. ఇటువంటి వారి ప్రభుత్వంలో రైతులు ఉండడం దౌర్భాగ్యం అని. రాష్ట్ర ముఖ్య మంత్రి కే వ్యవసాయం పైన అవగాహన లేదన్నారు. నిన్న తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన. ముఖ్యమంత్రి కనీసం కాలు అడుసులో కూడా పెట్టలేదన్నారు. ప్రతిపక్ష నేత బాపట్ల కు వస్తున్నాడు కాబట్టి ముఖ్యమంత్రిగా పరామర్శించకపోతే బాగుండదని మొక్కుబడి పర్యటన చేశాడని ఎద్దేవా చేశారు. తుఫాన్ సమయంలో మంత్రి రోజా రీల్స్ వీడియోస్ చేస్తూ జబర్దస్త్ డాన్సులు చేస్తూ ప్రజలకు కనువిందు చేస్తున్నారన్నారు. ఆమె మంత్రిగా బాధ్యతలు పూర్తిగా విస్మరించారని తెలిపారు. రాష్ట్రంలో చేతికొచ్చిన పంటలో పూర్తిగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమలో వరి ఉద్యాన పంటలైన టమోటో, అరటి తదితర పంటలకు పూర్తిగా నష్టం జరిగిందని తెలిపారు. కోస్తా జిల్లాలలో మిరప, మినుము పంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రాప్ఇన్సూరెన్స్ చేయకుండా రైతులను మోసగించిందన్నారు. కేవలం 16 మంది రైతులకు మాత్రమే ఇన్సూరెన్స్ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందని ఈ విధంగా రైతులను మోసగించడం జగన్మోహన్ రెడ్డికే చెల్లిందని పేర్కొన్నారు. గతంలో విశాఖలో హుద్ హుద్తుఫాను వచ్చినప్పుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండి కేవలం వారం రోజుల్లో విద్యుత్ నీటి సరఫరా చేసిన ఘనత ఉందన్నారు. విశాఖ తొందరగా తుఫాన్ ప్రభావంతో గట్టెక్కిందని ఈరోజు సరైన చర్యలు తీసుకోనందువలన నష్టం ఎక్కువగా ఉన్నదని గతంలోనే హెక్టార్కు రూ.20 వేలు నష్టపరిహారం ఇచ్చారని ఇప్పుడు పంట ఖర్చులు ఎక్కువయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యనిర్వాహ కార్యదర్శి రాటకొండ మధుబాబు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నవీన్ చౌదరి, రాజన్న, రెడ్డప్ప, సుధాకర్ రైతులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా వైభవ పద్యకవిత్వాభి మురళీధర్ రాజు సన్మానం

**విశాలాంధ్ర-పీలేరు:** పలమనేరు సాయి గార్డెన్స్ లో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆ సమితి అధ్యక్షులు పి.తులసీ నాథం నాయుడు అధ్యక్షతన జరిగిన సాహిత్య కవి సమ్మేళనంలో పీలేరులో తెలుగు భాషా సమితిని ఏర్పాటు చేసి తెలుగు భాషకి సేవచేస్తున్నందున ఆయనని తెలుగు సేవా పురస్కార గ్రహీతగా ఎంపికచేశారు .అందులకు గాను వారి ఆహ్వానం మేరకు జలకనూరి మురళీధర్ రాజు ఈసమావేశంలో తెలుగు భాషా వైభవ పద్యకవిత్వా ,కవితలతో తన గళంతో తెలుగు భాషావైభవాన్ని అక్కడ వినిపించారు. ఈసందర్భంగా వీరి సాహిత్యాభి సేవా నిరతికి గాను ఆసభలో. తిరుపతి సాహితీ సమాఖ్య అధ్యక్షులు గార్లపాటి దామోదరం నాయుడు,అవధాని ఆముదాల మురళీ,కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రధానాచార్యులు జింకా లక్ష్మీ నారాయణ మరియు గాలి గుణశేఖర్ల చేతులమీదుగా శాలువా,పూలమాల, జ్ఞాపికతో సన్మానించబడి పురస్కారాన్ని అందుకొన్నారు.

## కన్నెత్తి చూడని ఉద్యాన శాఖ అధికారులు

**విశాలాంధ్ర-గుర్రంకొండ :** మీచోంగ్ తుఫాన్‌తో పడమటి ప్రాంత టమోటా రైతులు పరిస్థితి దయనీయంగా మరణంతో రైతులు లబోదిబో మంటున్నారు .ఒక ఎకరా టమాటా సాగు చేయాలంటే రెండు లక్షల నుంచి మూడు లక్షల వరకు పెట్టుబడులు పెట్టాలి టమోటా ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు టమేటా సాగుకు కోట్ల పెట్టుబడును పంటపై పెట్టారు ఈ తరుణంలో వర్షాకాలంతో పంటను కాపాడుకున్నామనుకునే సమయంలో డిసెంబర్ ప్రారంభంలోనే తుఫాను ప్రభావం పంటపై భారీగా నష్టం కలిగించడంతో రైతుల ఆశలు నిరాశ్రలయ్యాయి. ముఖ్యంగా సాహెూ బాహు ఈ రెండు రకాల టమేటా విత్తనాలు నాటిన రైతులం పొలాలలోనే టమాటాలు రాలిపోయిన దృశ్యాలు ఎటు చూసినా కనబడుతున్నాయి. రైతులు తీవ్ర నష్టాలలో కొట్టు మిట్టులాడుతుంటే ఉద్యాన శాఖ అధికారులు కన్నెత్తి చూడలేదనిరైతులు ఆవేదన చెందుతున్నారు.

## టిడిపిని ఆదరించండి-ముస్లిం సోదరులతో నల్లారి

**విశాలాంధ్ర-పీలేరు:** రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపిని ఆదరించి బలోపేతం చేసి టిడిపిని గెలిపించాలని పీలేరులో ముస్లిం సోదరులతో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించిన కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ముచ్చటించారు. పీలేరులో టిడిపికి ఓటు బ్యాంక్ చెక్కుచెదరలేదని అందులో ముస్లింలు సంఖ్య అత్యధిక శాతం వుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపిని ఆదరించి తమ గెలుపుకు ముస్లిం సోదరులు సహకరించాలని కోరారు. ప్రతి సమస్యకు నేనున్నానని ఆ సమస్యను అప్పటికప్పుడే పరిష్కరించుటకు తాను ముందు ఉంటానని ఆయన ముస్లిం సోదరులకు, పీలేరు నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.

## మంత్రిని కలసిన పీలేరు సర్పంచ్

**విశాలాంధ్ర-పీలేరు:** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని పీలేరు సర్పంచ్ జినత్ షఫీ కలిశారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాటలాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. పీలేరు అభివృద్ధి,సంక్షేమం పరంగా మరింత ముందుకు తీసుకెళ్లాలని, పట్టణ అభివృద్ధి నిధుల కోసం ఆయన దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈవిషయంపై మంత్రి సానుకూలంగా స్పందించారని,త్వరలోనే పీలేరు పంచాయతీ అభివృద్ధికి మరింత సహకరిస్తానని తెలిపారని జినత్ షఫీ తెలిపారు.

## లారీ ఢీకొని అయ్యప్ప స్వామి భక్తుడు మృతి

**విశాలాంధ్ర-పీలేరు:** పీలేరు-రాయచోటి జాతీయ రహదారి. రాయల వారిపల్లి వద్ద లారీ ఢీకొని అయ్యప్ప స్వామి భక్తుడు మృతి చెందారు.మన్యం జిల్లా పార్వతీపురం కి చెందిన. ఏ.నారాయణ( 60) ఇరుముడి కట్టుకొని శబరిమలకు వెళుతూ మార్గమధ్యం రాయలవారిపల్లి వద్ద బస్సు ఆపిరోడ్డు దాటుతుండగారాయచోటి వైపు నుంచి లారీ వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో అయ్యప్ప స్వామి భక్తుడు అక్కడకక్కడే మృతి చెందాడు.

# టీడీపీ అధికారంలోకి రాగానే 20లక్షల ఉద్యోగాలు

### ఎలక్ట్రానిక్ తయారీ హబ్ గా ఉమ్మడి చిత్తూరు జిల్లా
### ఉద్యోగం, ఉపాధి లేక తప్పుదోవ పడుతున్న యువత
### సాయిబాబాగుడిలోప్రత్యేక పూజలో టీడీపీ జాతీయ నేత నల్లారి

**విశాలాంధ్ర-పీలేరు:** పీలేరు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వచ్చే ఐదేళ్లలో నిరుద్యోగులు, యువతీ యువకులకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ ఉద్యోగం వచ్చేంత వరకు ప్రతి నెల 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించడమే చంద్రబాబు లక్ష్యమని,తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.ఆయన పీలేరు పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్,సాయిబాబా గుడి వీధి,ముత్తురాసువీధి, బీవీ రెడ్డినగర్,వేణుమహల్ వీధి,శంకరాపురం వీధుల్లో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఇంటింటా తిరిగి టీడీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు.విద్యార్థినీ విద్యార్థులకు విద్యనందిస్తూ, యువతీ యువకుల సంక్షేమానికి పెద్దపీట వేసి భవిషత్తు నిర్మించడం కోసం టీడీపీ కసరత్తు చేస్తుందని అన్నారు.తెలుగుదేశం పార్టీ హయాంలో ఇప్పటికే తెచ్చిన ఎన్నోఎలక్ట్రానిక్ పరిశ్రమలు పని చేస్తున్నాయని యువతకు దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ఎలక్ట్రానిక్ తయారీ హబ్ గా తీర్చిదిద్దాలని యువ గళం పాదయాత్రలో భాగంగా కడపలో నిర్వహించిన మిషన్ రాయలసీమ కార్యక్రమంలో యువనేత నారా లోకేష్ ప్రకటించినట్లు తెలిపారు.వైసిపి ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాలు,ఉపాధిలేక తప్పుదోవ పడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని కళ్ళు ఉండి చూడలేని అసమర్థత ప్రభుత్వానికి గద్దెదింపాలని యువతకు పిలుపునిచ్చారు.పట్టణంలోని సాయిబాబా గుళ్లో కిషోర్ కుమార్ రెడ్డి పేరిట ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకం,తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సంచార జాతుల నియోజకవర్గ అధ్యక్షులుగా కావేటి నాగభూషణం

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :** నియోజకవర్గంలోని సంచార జాతుల ఇంచార్జ్ అధ్యక్షులుగా నారాయణపురం కావేటి నాగభూషణంను నియమించినట్లు రాష్ట్ర సంచార జాతర అధ్యక్షులు గోవింద రవి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని నియోజ కవర్గాల్లో పోటీ ఉన్నా శ్రీకాళహస్తి నియోజకవర్గం మాత్రం నాగభూషణం ఏకగ్రీవంగా నియమించడం జరిగిందని. సంచార జాతుల అభివృద్దే ముఖ్య ఉద్దేశ్యంగా అందరినీ కలుపుకొని అందరికీ అందుబాటులో ఉంటూ అందరి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ సంద ర్భంగా నాగభూషణం మాట్లాడుతూ తన మీద నమ్మకంతో నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పజె ప్పడం అభినందనీయమని పెద్దల ఆదేశాల మేరకు తన కర్తవ్యాన్ని నిర్వహిస్తానని అన్ని మండ లాల్లో కమిటీలు ఏర్పాటు చేసి సంచార జాతుల అభివృద్ధి ధ్యేయంగా పెద్దల దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జిగా పదవి రావడంతో నాగభూషణంను పలువురు అభినందించారు.

## చుక్కల నిడిగల్లు పంచాయతీలో పలు సమస్యలకు పరిష్కారం

- సర్పంచ్ చుక్కల కిరణ్

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :** చుక్కల నిడిగల్లు పంచాయతీలో పలు సమస్యలకు పరిష్కారం లభించినట్లు సర్పంచ్ చుక్కల కిరణ్ తెలిపారు. శ్రీకాళహస్తి మండలం, చుక్కల నిడిగలు పంచాయతీలో శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలు మేరకు సర్పంచ్ చుక్కల కిరణ్ ఆధ్వర్యంలో స్మశానానికి జెసిబితో దారి క్లీనింగ్ చేయించారు. అదేవిధంగా ఓటుకుంటే సెంటర్లో భారీ వర్షాలకు కరెంటు సమస్యగా ఏర్పడింది. వెంటనే కరెంటు సమస్య లేకుండా చేసి సమస్యను పరిష్కరించారు. పంచాయితీ మొత్తం శానిటేషన్ బ్లీచింగ్ పిచికారి చేశారు. ఇలా చుక్కల నిడిగల్లు పంచాయతీలో పలు సమస్యలను పరిష్కరించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## సత్వర న్యాయం కోసమే లోక్ అదాలత్: జిల్లా జడ్జి భీమ్‌రావు

**విశాలాంధ్ర -చిత్తూరు :** సత్వర స్వచ్ఛత న్యాయం జాతీయ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావ్ పేర్కొ న్నారు.శనివారం చిత్తూరు ఏస్టేట్ లో ఉన్న జిల్లా కోర్టు నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కరుణ కుమార్, మూడవ అదనపు జిల్లా జడ్జి శ్రీదేవి,బార్ అధ్యక్షు లు రాజేంద్ర రెడ్డి లతో కలసి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర స్వచ్ఛత న్యాయం,సమాన న్యాయం,ఉచితంగా న్యాయం పొందవ చ్చు నని కక్షదారులు అందరు ఉపయోగించు కోవలన్నారు. లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కక్షదారుల కోర్టుల చుట్టూ తిరిగే అవసరము ఉండదని, సమయం, డబ్బు ఆధావుతుందని కక్షదారులు స్నేహ పూర్వకంగా లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకోవచ్చునని తెలిపారు.జాతీయ లోక్ అదాలత్‌లో చెక్ బౌన్స్, మనీ రికవరీ సూట్లు, బ్యాంకు రుణాలు, బీమా, చిట్ ఫండ్, కుటుంబ తగాదాలు,కార్మిక వివాదాలు, ఇతర సివిల్ ,క్రిమి నల్, కాంపౌం డబుల్ ప్రీ-లిటిగేషన్ కేసులు రాజిచేయడం జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కరుణ కుమార్ మాట్లాడుతూ కేసుల కు సంబంధించి కోర్టుకు ప్రత్య క్షంగా హాజరు కాలేని వారికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైయే అవకాశం సుప్రీంకోర్టు కక్షదారుల కు కల్పించిందని ఈ అవకాశాన్ని కక్షల దారులు సద్విని యోగం చేసుకోవాలన్నారు. వివాదాలు లేని గ్రా మాలు తయారు చేయడమే లక్ష్యమని, జిల్లాలో లోక్ అదాలత్ ద్వారా సత్వర ఫలితా లను ప్రజలకు అందించుటకు కోసం కృషి చేస్తున్నా మన్నారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులు రాజీ చేయడమే లక్ష్యంగా పోలీసు, రెవెన్యూ బ్యాంకు లు, ప్రవేట్ చిట్ కంపిణి లు, బీమా సంస్థలు అందరు సహకరించాలని చూచించారు.చిత్తూరు జిల్లా లో ఎక్కువ కేసులు రాజీ చేసి రాష్టం లోనే జిల్లాను మొదటి స్థానం లో నిలుపడానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రయత్నాలు చేస్తున్నా మని తెలిపారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 13 మండలాల్లో 39 బెంచ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కోర్టు నందు 8 బెంచ్ లుద్వారా సుమారుగా వివిధ రకాల కేసులు రాజీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు న్యాయవాదులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబును సీఎం చేయడం కోసం అందరూ సమిష్టింగా పనిచేద్దాం

----- మాజీ ఎమ్మెల్యే హేమలత -----

**విశాలాంధ్ర - పుత్తూరు టౌన్:** నారాయణవనం మండల కేంద్రం లోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 లో జరిగే సార్వితిక ఎన్నికల్లో సీఎంను చేయడం కోసం నాయకులు కార్యకర్తలు విభేదాలను పక్కనపెట్టి అం దరూ సమిష్టింగా పనిచేద్దామని సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హెడ్ హేమలత పేర్కొన్నారు శనివారం మధ్యాహ్నం స్థానికంగా వినాయ కుని ఆలయం ఆవరణంలో మండల తెలుగుదేశం పార్టీ ని ఎన్ను కున్న తర్వాత మొదటి సర్వసభ్య సమావేశంకు పి.గిరిబాబు అధ్యక్షుడుగా జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే హేమలత పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024లో జరిగే ఎన్నికలలో నియో జకవర్గ స్థాయిలో అందరూ నాయకులు కార్యకర్తలు విభేదాలు అన్నిటిని పక్కనపెట్టి పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేద్దామన్నారు రాష్ట్రంలో ముఖ్య మం త్రిగా చంద్రబాబుని సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా హెచ్ హెలెన్ హేమలతను అధిక మెజార్టీతో గెలిపించు కుందామన్నారు. ఈ రోజు జరిగే సమావేశానికి కొంత మంది మండల స్థాయి నాయకులు రాకపోయినా వారం దరినీ కలుపుకొని ముందుకు వెళదామన్నారు త్వరలోనే గ్రామ గ్రామానికి టిడిపి జెండా ఎగరవేద్దామన్నారు అనంతరం మండల టిడిపి కన్వీనర్ ఎన్నికైన ది బాబును టి షణ్ముఖము ఘన సత్కరించారు ఈ కార్యక్రమంలో కెవిబి పురం టిడిపి నాయకుడు మునుస్వామి యాదవ్ నాయకులు కేఎస్ రవి పులి స్వామి యాదవ్ వాసుదేవన్ కుమార్ మురుగేష్ రెడ్డి సర్వనారెడ్డి పుల్లారెడ్డి బాబు ఆరుముగం గోపి మునివేలు సుబ్రహ్మణ్యం కూల్ డ్రింక్ రమేషు మోహన్ సుబ్రహ్మణ్యం దాన పరశురాం జై చంద్ర నాయుడు పి లక్ష్మణ్ లోకయ్య అలి విజయ్ కుమార్ లత రమేష్ బాబు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**విశాలాంధ్ర -చిత్తూరు:** ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ విమర్శించారు. నేడు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చిత్తూరు డివిజన్ పార్టీ సభ్యుల సమావేశం సుగుణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రామిశెట్టి వెంకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా పోరాటాలను అణచివేయడానికి ప్రయత్నిస్తుందని దుయ్యపట్టారు. అంగన్వా డీలు సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించు కోలేదని అంగన్వాడీలు సమ్మె నోటీసు ఇచ్చిన చర్చలతో కాలయాపన చేస్తా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆశా వర్కర్లు కు అవసరం లేని యాపులు పెట్టి వాళ్లను ఆవేదనకు గురి చేస్తా ఉన్నారని ,పని భారం పెంచడమే కాకుండా వారిపై అధికారులు తమ పనిని వారిపై రుద్ది చేయకపోతే భయపెడుతున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పిల్లలకు వంట చేసి పెడుతున్నప్పటికీ వారి పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తా ఉందని, కేవలం మూడు వేల రూపాయలు ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకోవడమే కాకుండా వారు పని చేసే చోట బియ్యం కూరగా యలు ఫోటోలు తీసి ప్రభుత్వానికి పెట్టాల్సిన పరిస్థితి ఉందని ఆయన తెలిపారు. జగనన్న గోరు ముద్దతో కార్మికులపై భారం మోపుతోందని అందుకు సరిపడా డబ్బులు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పద్ధతిలోనే ఓ పి ఎస్ ను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .రామిశెట్టి వెంక య్య మాట్లాడుతూ రైతులు రైతు కూలీలును ఆదుకోవడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదని రైతులంతా ఏకం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు ఇవ్వాల్సింది రైతు భరోసా కాదని సాగుకు నీళ్లు ఇవ్వాలని ఎరువులు సబ్సిడీ విద్యుత్తు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు .విద్యుత్ మీటర్లు పెట్టి రైతుల నుండి దోచుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్ని రాష్ట్రాలలో నీటికి విద్యుత్ మీటర్లు వ్యతిరేకించినప్పటికీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు తలులూపుతూ రైతులుకు అన్యాయం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. సురేంద్రనాథ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ గ్రీన్ అంబాసి డర్లు గ్రామాలలో ప్రజలకు అంటూ వ్యాధులు సోకకుండా కాలవలు వీధులు శుభ్రం చేస్తున్నారని వారికి వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తా ఉందని వెంటనే వారికి పెండింగ్ జీతాలు ఇచ్చి ముఖ్యమంత్రి ఇచ్చిన జీవోను అమలు చేసి పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గుడిపాల యాదమరి బంగారుపాళ్యం తవణంపల్లి చిత్తూరు నగరం మండలాల నుంచి సభ్యులు హాజరయ్యారు. అనంతరం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ చిత్తూరు డివిజన్ కార్యదర్శిగాసురేంద్ర నాథ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు కమిటీ సభ్యులుగా సుగుణ, దేవయాని, మేఘల ఆర్ సదాశివం, రామారావు, సుమతిలు ఎన్నికయ్యారు.

## బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక లన భోజనాలు

**విశాలాంధ్ర - గూడూరు :** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గూడూరు శాఖ ఆధ్వర్యంలో శనివారం రెండవ పట్టణంలోని ముంగమూ రు సీతమ్మ బ్రాహ్మణ భవన్ లో కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తులసి పూజ విష్ణు సహస్రనామ పారా యణం, ఉసిరిక వృక్ష పూజా కార్యక్రమాలు, పార్వతీ పరమేశ్వర పూజా కార్యక్రమం కోశాధికారి ఏలూరు లలితమ్మ ఆధ్వర్యంలో మహిళా భక్తుల తో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అనిమిళ్ళ శివకుమార్, చిట్టమూరు శ్రీనివాసరావు, డిబి శ్రీనివాసరావు, పి. పురుషో త్తం రావు, కడివేటి రామమూర్తి, గాదే మల్లికార్జునరావు, వేపకమ్మ, నరసింహారావు, వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

----- మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి -----

**విశాలాంధ్ర - పుంగనూరు:** మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి శనివారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రోజున రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన ఉందన్నారు ఈ పర్యటనలో భాగంగా ఉదయం 9 గంటలకు కప్పాడ మిట్టపల్లి లో హెల్త్ సెంటర్ ప్రారంభించడం 9:30 గంటలకు ఆరేడు గుంటలో సబ్‌స్టేషన్ ప్రారంభించడం 10 గంటలకు హార్బీ కే కేంద్రం ప్రారంభించడం 10:30 గంటలకు ఏటవాకిల్లిలో ఆరోవో ప్లాంట్ ప్రారంభించడం 11 గంటలకు మంగళంలో ఆరోవో ప్లాంట్ ప్రారంభించడం 11:30 గంటలకు పుంగనూరు టౌన్ నందు చంద్రశేఖర్ రెడ్డి గారి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం 11:45 కు ఉలవల దిన్ని గ్రామంలో ఆరో ప్లాంట్ ప్రారంభించడం 12 గంటలకు ఎంసీ పల్లిలో సబ్ స్టేషన్ ప్రారంభించడం 12:30 గంటలకు చంద్రమాకులపల్లి గ్రామంలో సబ్‌స్టేషన్ ప్రారంభించడం మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు ఆర్ బి కే హెల్త్ సెంటర్ ను ప్రారంభించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు మంత్రి పర్యటనను పార్టీ నాయకులు కార్యకర్తలు మండల అధికారులు అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి మండల సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ఎంపీపీ కోమ్మరి రమణ సర్పంచ్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## గంధము అన్నదానంకు ఆర్థిక సాయం

**విశాలాంధ్ర - పుంగనూరు:** చౌడేపల్లి మండలం దాదేపల్లి గ్రామంలో ఉండు మసీదులో జరుగు గంధము అన్నదాన మునకు భారత చైతన్య యువ జన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ముస్లిం సోదరులకు శనివారం రోజున ఆర్థిక సాయం ప్రకటించడం జరిగింది ఈ సాయాన్ని ఆర్సివై సభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ము స్లిం సోదరులకు చెక్కు రూపంలో అందించడం జరిగింది ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే గంధం అన్నదానమునకు బి రామచంద్ర యాదవ్ అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు ముస్లిం సోదరులు అంగ రంగ వైభవంగా ఈ వేడుకను జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు ఆర్థిక సాయం అంది ంచిన రామచంద్ర యాదవ్ కు ఎల్లవేళలా అండగా ఉంటామని ఆ అల్లా ఆశీస్సులు ఆయనకు ఉండాలని కోరుకుంటున్నామని ముస్లిం సోదరులు పేర్కొన్నారు.

## శాస్త్ర సోక్తంగా కమలాంజనేయ స్వామికి ఆకు పూజ

**విశాలాంధ్ర - చౌడేపల్లి:** స్థానిక కమలాంజనేయ స్వామి ఆలయంలో శాస్త్ర సోక్తంగా స్వామివారికి ఆకు పూజ నిర్వహించారు ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు వశిష్టాచార్యులచే స్వామివారికి విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు కార్తీక శనివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు వారికి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే ప్రజలకు భవిష్యత్తు

**పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు**

**విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్ర. ప్రజలకు భవిష్యత్తుకు గ్యారెంటీ లభిస్తుందని పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు పేర్కొన్నారు.పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 73వ బూతు నెత్తం గ్రామం నందు బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే వర్తించే పథకాలను వివరించడం జరిగింది ఈ సందర్భంగా గాలి జీవరత్నం నాయుడు మాట్లాడుతూ.మహిళలకు మహాశక్తి, రైత అన్నదాత, బీసీలకు రక్షణ చట్టం, యువగళం పథకం ద్వారా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం పట్ల మహిళలు, యువత ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ పార్టీ ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్, 73వ బూత్ ఇంచార్జ్ వినోద్ కుమార్ యాదవ్, యూనిట్ ఇంచార్జ్ ఈశ్వర్ యాదవ్, ఐటీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గోపీనాథ్, వార్డు ఇంఛార్జ్ హేమాద్రి, గ్రామస్తులు చిరంజీవులు, నటరాజ రెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేద్దాం

---- యంయల్ సి బల్లి కళ్యాణ్ ----

**విశాలాంధ్ర-చిల్లకూరు:** ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారిగా ప్రియ తమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారుల సామర్థ్యం వెలికితీయడం , ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చు కోవడం , క్రీడలను ప్రోత్సాహించాలనే సంకల్పం తో ఆడుదాం ఆంధ్రా అనే క్రీడాపండుగను మన ముందుకు తీసుకురావడం జరిగిందని యంయల్ సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి చిల్లకూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ప్రకటిం చారు. విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు. యంపిడివో సూర్య సాయి మాట్లాడు తూ నియోజకవర్గ స్థాయిలో , జిల్లా స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలో నగదు బహుమతులు 12 కోట్ల రూపాయలు క్రీడాకా రులకు అందచేసేం దుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిధులను కేటా యించిన విషయం చరిత్రలోనే నిలిచిపోతుంది అన్నారు. ప్రతి ఒక్కరు ఉత్సా హంగా ముందుకు వచ్చి పాల్గొనాలని తాహాశీల్దారు శ్రీనివాసులు కోరారు. జడ్పీటీసీ మన్నెం తనవంతు సహకారాన్ని అందిస్తామన్నారు. సీనియర్ నాయకులు దువ్వూరు క్రిష్ణారెడ్డి, కలవకొండ ఉడతా శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## తీరప్రాంత గ్రామాలకు అదాని పోర్టు నీటిసరఫరా

**విశాలాంధ్ర-చిల్లకూరు :** వర్షాలకు తోడు తుఫాను ప్రభావంతో త్రాగు నీటికి ఇబ్బందులు పడుతున్న తీరప్రాంత గ్రామాలలో గత నాలుగు రోజులుగా అదాని క్రిష్ణాపట్నం పోర్టు ఆధ్వర్యంలో నీటి సరఫరా జరి గింది. తమ వంతు సాయం చేసేందుకు ఎప్పుడూ ముందు ఉంటా మని పోర్టు అధికారి గంటా వేణుగోపాల్ తెలిపారు. పోర్టు సిబ్బంది విజయ వంతంగా నీటిని అందించారు.

## గిరిజనులకు తుఫాను సాయం

**విశాలాంధ్ర-చిల్లకూరు:** గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు తుఫాను ప్రభావంతో, నక్కల కాలువ ఖండ్రిగలో పలు ఇబ్బం దులు పడుతున్న గిరిజనులకు యం యల్ సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి చేతుల మీదుగా, తాహాశీ ల్దారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో బియ్యం, వంటనూనె, కంది పప్పు, ఆలుగడ్డలు , ఉల్లిపాయలు తదితర నిత్యా వసర సరు కులను అందచేసారు. నాయకులు బల్లవోలు క్రిష్ణారెడ్డి, వెంకటగిరి యువనేత యోగి, తిరుపతి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు వాకాటి ప్రభాకర్ మరియు విఆర్వో లు గిద్దలూ రు రమణయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పుత్తూరులో తుఫాన్ బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ

**విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :** రాష్ట్ర మంత్రి సోదరులు శ్రీ వై.రాం ప్రసాద్ రెడ్డి పుత్తూరు మునిసిపాలిటీ మరియు రూరల్ మండల పరిధిలోని సుమారు 234 మంది తుఫాన్ బాధితుల కుటుం బాలకు శనివారం నిత్యావ సర వస్తువుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. నగరి నియాజకవర్గం లోని పుత్తూరు మునిసిపాలిటీ మరియు రూరల్ మండల పరిధిలో తుఫాన్ వలన ఇటీవల కురి సిన భారీ వర్షాలకు జనజీవనం అసవ్యస్థమై పలు లోతట్టు ప్రాం తాలు జలమయం కావడం, ఇల్లు కోల్పోవడం వలన తీవ్రంగా నస్టపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యావసర వస్తువులను అయన పంపిణి చేశారు. పుత్తూరు ముని సిపాలిటీ మరియు రూరల్ మండల పరిధిలో ఒక్కో కుటుంబానికి

25 కిలోల బియ్యం, ఒక లీటర్ నూనె మరియు ఒక కిలో కంది పప్పు వంతున 234 తుఫాన్ బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మునిసి పాలిటీ మరియు రూరల్ మండల ప్రజా ప్రతిని ధులు, మండల రెవిన్యూ అధికారులు, వైస్సార్సీపీ

## సోమలలో ప్రారంభమైన వికసిత భారత్ సంకల్ప యాత్ర

----- ఎం.డి.ఓ.నాగరాజ -----

**విశాలాంధ్ర - సోమల :** సోమల మండలంలో కేంద్ర ప్రభుత్వం తల పెట్టిన వికసిత భారత్ సంకల్ప యాత్ర ను 9 .12.23 తేదీ నుండి 19.12.23 తేదీ వరకు ప్రభుత్వం నిర్ణయం మేరకు షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు నిర్వహిస్తారని మండల అభివృద్ధి అధికారి.బి.నాగరాజ తెలిపారు. ఈ సందర్భంగా 9.12.23 వతేది శనివారం నెల్లిమంద (పం)కి చెందిన చింతల వారి పల్లి ,అలాగే 81 ఉప్పర పల్లి గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్ర ను అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండలం లోని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన సమావే శంలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి సవివరంగా ఆయా శాఖల అధికారులు గ్రామస్తులు కు తెలియజేసారు.మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేదల కోసం 17 రకాలైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విషయం కూలంకషంగా తెలియజేసారు.ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఆయుష్మాన్ భవ పథకం కింద 5 లక్షల రూపాయల వరకు ఉచితంగా దేశం (ఇండియా) లో ఎక్కడైనా ఉచితంగా ఆరోగ్య సమస్యలు పరిష్కరించకొవచ్చు అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా.విజయ లక్ష్మి డా.ప్రదీప్ లు వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ ,సిద్ధులమ్మ లు అధికారులు దినకర్ ,సుధాకర్ ,జావిద్ ,శివరత్నమ్మ ,హరిత అమారనాథ్ ,రహీమవిజయ కుమార్ ,కార్యదర్సులు వెంకట రమణ ,జయశంకర్ డ్రోన్ కెమెరా మధు లు ,అంగన్వాడి కార్యకర్తలు ,ఆశ కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### 1000 ఎకరాల అసైన్డ్ భూములను

# పేదలకుపంచేందుకు సిద్ధం చేయాలి

----- రెవెన్యూశాఖకు సూచించిన యంయల్ సి బల్లి కళ్యాణ్ -----

**విశాలాంధ్ర-చిల్లకూరు:** చిల్లకూరు మండలపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం యంపిపి తుపాకుల వెంకటరమణమ్మ అధ్యక్షతన మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం యంపిడివో సూర్య సాయి నిర్వహించారు. యంయల్ సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి ముఖ్యఅతిధిగా బల్లి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. యంఎల్ సి మాట్లాడుతూ చిల్లకూరు మండలంలో 1000 ఎకరాల ప్రభుత్వ భూములను భూమి లేని నిరుపేదలకు పంచాలన్నది తన ఆశయం అని తెలిపారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ శ్రీనివాసులుకు సభాముఖంగా సూచిం చారు. తమ తండ్రి దివంగత నాయకులు గూడూరు నియోజకవర్గ పరిధిలో నాలుగు పర్యాయాలు యంయల్ఏ గా , మంత్రి గా , యంపిగా పనిచేసిన కాలంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను పేదలకు దళితులకు పంచిన విషయం గుర్తు చేసారు. తాను తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ పేదలకు సేవ చేస్తామని చెప్పారు. అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. తుఫాను సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. జడ్పీటీసీ మన్నెం శ్రీనివాసులు , వైస్ యంపిపి పోలుబోయిన చెంగయ్య కోటేశ్వరరావు , యంపిటిసిలు మాధవి , జానకిరామ్, కమ్మవారిపాళెం సర్పంచ్ చిట్టేటి నారాయణ, సీనియర్ నాయకులు బల్లవోలు క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర -చిత్తూరు: మహిళా సమాఖ్యా చిత్తూరు నగర స్థాయి కమిటీని ఏపీ మహిళా సమాఖ్యా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.విజయగౌరి ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. .ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యా చిత్తూరు నగర స్థాయి కమిటీ -గౌరవ అధ్యక్షురాలుగా కె.విజయగౌరి,అధ్యక్షురాలుగా బి.కుమారిఉపాధ్యక్షురాలుగా ఆర్.రోజా వర్కింగ్ ప్రెసిడెంట్ గా దుర్గాప్రధాన కార్యదర్శి గా వి.కోమలసహాయ కార్యదర్శిగా బి. బేబికఆర్గనైసింగ్ కార్యదర్శిగా కే.కవితకోసాధికారిగా ఏ.జమిలాబీ వీళ్ళతో పాటు మరో ఏడు మందిని కమిటీసభ్యులుగా ఎన్నుకున్నారు.

## కాణిపాకంలో భక్తుల రద్దీ

**విశాలాంధ్ర - చిత్తూరు :**స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం శనివారం ఉదయం నుంచే అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శించుకున్నారు. అతి శీఘ్ర దర్శనం, శీఘ్ర దర్శనం క్యూలైన్లోని భక్తులు, శబరిమలై వెళ్ళు అయ్యప్ప స్వామి భక్తులు ముందుగా కాణిపాకం గణపతి స్వామిని దర్శించుకోవడానికి వస్తుండడంతో అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. కూరేస్ల వద్ద ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## గణనాధుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర చిత్తూరు : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం కర్ణాటకహైకోర్టు న్యాయమూర్తి ఎం .రాజేంద్ర కుటుంబ సభ్యులతో కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

# కొలతల్లో తేడా ఉంటే కఠిన చర్యలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : వరద బాధితులకు అందించే బియ్యం, సరకుల కొలతల్లో తేడా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ స్పష్టం చేశారు. గూడూరు పట్టణంలోని సనత్ నగర్ ప్రాంతంలో వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాను కారణంగా నీట మునిగిన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రతి కుటుం బానికి 25కేజీల బియ్యం, కందిపప్పు, నూనె, ఉల్లిపాయలు, ఉర్లగడ్డలు ఇవ్వాలని ప్రభు త్వం ఆదేశించిందన్నారు. ఈ క్రమంలోనే గూడూరు పట్టణంలోని మూడో సచివాలయం పరిధిలోని సనత్ నగర్ ప్రాంతంలో బాధితులకు బియ్యం, సరకులు పంపిణీ చేశామన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు బియ్యం, కంది పప్పు తూకాలు వేయించారు. బియ్యంలో మూడు కిలోలు, కందిపప్పులో 250గ్రా ముల తక్కువ ఉండడాన్ని గుర్తించారు. దీంతో వరప్రసాద్ రావు,దేవసేనమ్మలు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు అందించే వస్తువుల్లో చేతివాట ప్రదర్శించడం ఏమిటని ప్రశ్నించారు. సచివాలయంలో అంతమంది సిబ్బంది ఉంటే అందరూ ఇక్కడకు ఎందుకు రాలేదని దేవసేనమ్మ అసహనం వ్యక్తం చేశారు. ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. అనంతరం పేదలకు బియ్యం, సరకులు వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బొమిడి శ్రీనివాసులు, అజీజ్ ఖాన్, అహ్మద్ బాషా, అల్తాఫ్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన వారికి అండగా ప్రభుత్వం : ఆర్డీఓ

విశాలాంధ్ర - గూడూరు : భారీ వర్షాలకు నష్టపోయిన నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ అండగా నిలిచిందని ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ అన్నారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో తహశీల్దార్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్‌తో ప్రాణ నష్టం వాటిల్లకుండా రేయింబవళ్ళు తనతో పాటు కలిసి పనిచేసిన తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బం దికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు సహాయం అందిస్తుందన్నారు. మిచౌం గ్‌తో కురిసిన వర్షాలు భారీ నష్టాన్ని మిగిల్చాయన్నారు. అంతకు ముం దు రాజకీయ పార్టీలతో ఆయన సమావేశమయ్యారు. జిల్లాలోని 60 వేల కుటుంబాలకు 2,500 వంతున పరిహారం అందిస్తామని సీఎం ప్రకటించడం హర్షణీయమన్నారు. 40, 50 ఏళ్ల కింద ఇంతటి భారీ విపత్తు సంభవించిందని తెలిపారు. ఈ విపత్తును ప్రజలు ఎవరు ఊహించలేదన్నారు.

# రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు శ్రీచైతన్య విద్యార్థులు

విశాలాంధ్ర - గూడూరు : మదనపల్లిలో జరగనున్న రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు గూడూరు శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు అండర్ 14 విభాగంలో ఎంపికయ్యారు. ఈ పోటీలకు బాలికల విభాగం నుండి కరీమున్నీషా, బాలుర విభాగం నుండి వాహత్ బేగ్ లు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కోటా శ్రీనివాసులు తెలిపారు. పాఠశాలల ఏజీఎం ఎం శ్రీకాంత్ ఇద్దరు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కోటా శ్రీనివాసులు మాట్లాడుతూ గూడూరు శ్రీ చైతన్య పాఠశాలలో విద్య తో పాటు క్రీడలకు కూడా ప్రాముఖ్యతను ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ లు శ్రీహరి, హరి బ్రహ్మాయాదవ్, గాంధీ, ప్రైమరీ ఇంచార్జి చందన, ప్రీ ప్రైమరీ ఇంఛార్జి కిరణ్మయి, ప్రైమరీ కో ఆర్డినేటర్ అఫ్సర్ పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ రూప పాల్గొన్నారు.

## వినాయకుని సేవలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

**విశాలాంధ్ర - చిత్తూరు:** స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు (వాసు) శనివారం కాణిపాకం విచ్చేశారు. ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.